
# మన్ కీ బాత్

వాల్.8



# MANN KI BAAT
## VOL.8

**Authors**
Sarda Mohan and Tanushree Banerji

**Illustrations and Cover Art**
Dilip Kadam

**Assistant Artist**
Ravindra Mokate

**Production**
Amar Chitra Katha

**Colourists**
Prakash Sivan, Prajeesh V. P. and Periasamy Samikannu

**Flat Colourists**
Vineesh S. Sreedharan and Srinath Malolan M.

**Layout Artist**
Akshay Khadilkar

**Published by**
Amar Chitra Katha Pvt. Ltd

TELUGU

ISBN – 978-93-6127-498-5

Amar Chitra Katha Pvt. Ltd, January 2024

© Ministry of Culture, Govt of India, January 2024
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.

You can now get ACK stories as part of your classroom with **ACK Learn**, a unique learning platform that brings these stories to your school with a range of workshops. Find out more at **www.acklearn.com** or write to us at **acklearn@ack-media.com**.

నా ప్రియమైన పిల్లలారా,

భారతదేశాన్ని భిన్నత్వం కలిగి ఉన్న దేశం అని అంటారు. ఇది నిజం. మనం విభిన్న భాషలు మరియు సంస్కృతులతో కూడిన వ్యక్తులతో ఉన్నాము, అయినా మనం అందరితో కలిసి ఉన్నాం. మనందరినీ కలుపుతున్నది విలువలు, మన ఆలోచనలు మరియు మన వైఖరి.

ప్రతిచోటా సహజ వనరులు తగ్గుతున్నాయన్న విషయం మీకందరికీ తెలుసు. అడవులు తగ్గిపోయి నీరు ఎండిపోతోంది. కానీ మన దేశమంతటా 'సమస్యలను పరిష్కరించే' వైఖరి ఉన్న వ్యక్తులు ఉన్నారు. వారు సమస్యను చూశారు, పరిష్కారం గురించి ఆలోచించారు మరియు దానిని అమలు చేయడానికి వారు చేయగలిగినదంతా చేసారు. అలా చేయడం ద్వారా, వారు తమ స్వంత జీవితాలను, వారి పొరుగువారి జీవితాలను మరియు పక్షులు మరియు జంతువుల జీవితాలను కూడా మెరుగుపరిచారు.

ఒంటరిగా అడవిని సృష్టించిన అస్సాంకు చెందిన జాదవ్ పయంగ్ గురించి చెప్పడానికి నాకు గర్వంగా ఉంది. అది నేడు పులులు మరియు ఖడ్గమృగాలు తమ నివాసాలను ఏర్పరచుకున్న ఒక అడవి.

అస్సాంను దాటి కేరళకి వస్తే, అక్కడ రఫీ రామ్‌నాథ్ చిన్న అడవిని కూడా సృష్టించాడు. ఒరిస్సాలో అమ్రేష్ సామంత్, కర్ణాటకలో సురేష్ కుమార్, ఉత్తరాఖండ్‌లో జగదీష్ కునియాల్ కూడా మొక్కలు నాటడం ద్వారా సమస్యలను పరిష్కరించారు.

మిజోరంలోని ప్రజలు తమ విలువైన నది చిటే లుయిని శుభ్రం చేశారు; ఆ తర్వాత, వారు అక్కడ నుండి తొలగించిన ప్లాస్టిక్ నుండి, వారు ఒక రహదారిని నిర్మించారు! దేశంలోని మరొక చివర, తమిళనాడులోని మహిళలు తమ ఎండిపోయిన నాగనదికి తిరిగి జీవం పోశారు.

కాబట్టి మీరు చూసినట్లయితే, మీరు ఎక్కడ నివసిస్తున్నారనేది విషయం కాదు. మీరు మీలో 'సమస్యను-పరిష్కారించగల' వైఖరిని పెంపొందించుకోగలిగితే, మీరు ఎక్కడైనా మార్పు తీసుకురావచ్చు.




# కంటెంట్స్


| | | |
|---|---|---|
| 1 | అమ్రేష్ సామంత్ | 3 |
| 2 | ఇందర్‌పాల్ సింగ్ బాత్రా | 6 |
| 3 | జాదవ్ పయంగ్ | 9 |
| 4 | జగదీష్ చంద్ర కునియాల్ | 12 |
| 5 | రఫీ రామనాథ్ | 15 |
| 6 | రిపు డామన్ బెల్వీ | 18 |
| 7 | రివర్ నాగనది | 21 |
| 8 | సంగే షెర్పా | 23 |
| 9 | సేవ్ చిటె లుయి | 26 |
| 10 | సురేష్ కుమార్ | 28 |
| 11 | తులసి రామ్ యాదవ్ | 31 |

# అమ్రేష్ సామంత్



విద్యార్థులు ఒక పర్యావరణ వేత్తతో వాతావరణ మార్పులపై ప్రత్యేక క్లాసులో ఉన్నారు.
సర్, మీరు ఒక్కరే ఒక అడవి మొత్తాన్ని సృష్టించారంట నిజమేనా?
ఇంకా చేయలేదు, కానీ కొందరితో కలిసి నేను ఆ పని కోసం కృషి చేస్తున్నాను.
కానీ ఎందుకు సర్? అది వ్యవసాయం లాంటిది కూడా కాదు. దాని నుంచి మీకు ఎటువంటి ఆహారం రాదు.
అడవులను సృష్టించడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. అది కాలుష్యం మరియు వాతావరణ మార్పులతో పోరాడటానికి సహాయ పడుతుంది. అది గాలిని శుభ్రపరచడానికి, పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడానికి మరియు తూఫానులు మరియు వరదల నుండి పరిసర ప్రాంతాలను రక్షించడంలో సహాయపడుతుంది.
పెరుగుతున్న కాలుష్యంలో అడవులను పెంచడం నేటి అవసరం. అదృష్టవశాత్తూ, అడవులను సృష్టించడానికి పనిచేస్తున్నవాళ్ళు ఉన్నారు. అలాంటి వారిలో ఒకరు ఒరిస్సాకు చెందిన అమ్రేష్ సామంత్
ఆయన కథను నేను మీకు చెబుతాను.
ఒరిస్సాలోని తీరప్రాంతానికి చెందిన బిల్వాలి అనే గ్రామంలో పెరిగారు అమ్రేష్ సామంత్
మన గ్రామానికి మరో తుఫాను రాబోతోంది. మన ఇల్లు సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాను.
తుఫానులు ఇంత విధ్వంసం సృష్టించకుండా ఆపడానికి మనం ఏదైనా చేయాలి.
అమ్రేష్ ఒక ఎలెక్ట్రికల్ ఇంజనీర్, కానీ ప్రకృతి వైపరీత్యాలను నివారించాలనే ఆలోచన తనలో ఎప్పుడూ ఉండేది.
నదీ తీరాల మీద చెట్లను నాటడం వల్ల తుఫానుల ప్రభావం తగ్గుతుందని నేను చదివాను. మీరు నాకు సహాయం చేస్తారా?
తప్పకుండా. మాతో మా స్నేహితులని కూడా తీసుకొని వస్తాము.


కొంతమంది వాలంటీర్లతో కలిసి, 1995లో అమ్రేష్ నదీ తీరాలా చుట్టూ చెట్లను నాటడం మొదలుపెట్టారు.
సరస్సుల చుటూ కూడా నాటుదాము.
అలానే పక్కనే ఉన్న రోడ్ల మీద ఇంకా కొన్ని బహిరంగ ప్రదేశాల్లో కూడా.
కొన్ని సంవత్సరాలుగా, అమ్రేష్ మరియు తన బృందం జగత్‌సింగ్‌పూర్ జిల్లా అంతటా అనేక ప్లాంటేషన్ డ్రైవ్‌లను నిర్వహించారు.
ఒరిస్సాలో తూఫాను వచ్చినప్పుడు -
చెట్లు పడిపోయాయి.
ఇళ్లకు జరిగే నష్టం ఏమీ తగ్గలేదు.
పరిష్కారం కోసం ఆమ్రేష్ చాలా సంవత్సరాలు వెతికారు. 2015లో -
గ్రామ్య జంగల్* మన సమస్యకు పరిష్కారం. మైక్రోఫారెస్ట్‌లను తయారు చేయడానికి మనం చెట్ల సమూహాలను నాటాలి. ఇది సాయిల్ ఏరోషన్‌ను తగ్గించడంతో పాటు తుఫానులు మరియు వరదల ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది.
కానీ అలా చేయడానికి చోటు ఎక్కడుంది?
ఆమ్రేష్ మరియు తన బృందం గ్రామస్తులను కాస్త స్థలం దానం చేయమని అడగటం మొదలుపెట్టారు.
మేము మా భూములను ఉచితంగా ఎందుకు ఇవ్వాలి?
అక్కడ ఆహారం కోసం పంటలను పండించి ఆ చోటును మరింత ప్రయోజకరంగా చేయగలం.
వారి అభ్యర్థనను చాలా మంది గ్రామస్తులు తిరస్కరించారు.


*గ్రామీణ అడవి





*గ్రామ పెద్ద

^term of respect


# ఇందర్‌పాల్ సింగ్ బాత్రా




నాయర్ సర్ మరియు తన విద్యార్థులు ప్రకృతిలో నడుస్తూ ఉన్నారు.
మనం నడవడం మొదలుపెట్టినప్పటి నుంచి ప్రత్యేకమైన పక్షులు ఏవీ కనిపించలేదు.
చూడండి, పిచుకలు!
అవి అంత ప్రత్యేకమైనవి కావు.


పిచ్చుకలు ఇప్పుడు అంతరించిపోతున్న జాతి అని మీకు తెలుసా?
అంటే అవి అంతరించిపోతాయా?


కొన్ని సంవత్సరాలుగా పిచ్చుకల సంఖ్య తగ్గిపోతూ ఉంది. మన అదృష్టం కొద్దీ, ఇందర్‌పాల్ సింగ్ బాత్రా లాగా, వాటి సంరక్షణ కోసం కృషి చేసేవారు కొందరు ఉన్నారు.

ఇందర్‌పాల్ సింగ్ బత్రా వారణాసిలో నివసించే ఆహార వ్యాపారవేత్త. ఒక రోజు -
సోనియా, నిన్న సాయంత్రం నేను అలా నడుస్తున్నప్పుడు ఒక పిచ్చుకను చూసాను. నేను వాటిని చూసి చాలా సంవత్సరాలు అయింది.
నా చిన్నతనంలో ఎన్నో పిచ్చుకలను చూసేవాడిని.






ఇప్పుడు పొడవైన బిల్డింగులు చాలా ఉండి, చెట్లు తక్కువ అవ్వడంతో, వాటికి గూళ్ళు చేసుకోవడానికి చోటు లేకుండా పోయింది. అందుకే వాటి సంఖ్య తగ్గిపోయింది.
నిజమే, కానీ మనం ఏమి చేయగలం?



పిచ్చుకల కోసం ఇందర్‌పాల్ ధాన్యాలు మరియు విత్తనాలను బయిట ఉంచడం మొదలుపెట్టారు. కాసేపటికి -
చూడు, వాటిని తినడానికి కొన్ని పిచ్చుకలు వచ్చాయి. అవి వస్తూనే ఉండాలని నేను కోరుకుంటున్నాను.
కొన్ని వారాల తర్వాత ఇందర్‌పాల్‌కు ఒక ఆలోచన వచ్చింది -
నేను ఈ కుండకి ఒక రంధ్రం చేసి, దాంట్లో గడ్డి నింపాను. మన ఇంటి బయిట దీన్ని అతికిస్తాను, పిచ్చుకలు దీన్ని గూడుగా వాడుకుంటాయేమో చూద్దాం.
కాసేపటికి -
చూడండి, మీ ఆలోచన పనిచేసింది.
నాకు చాలా సంతోషంగా ఉంది! నేను ఇంకొన్ని కుండలు ఆర్డర్ చేసి, పిచుకలకు ఇంకొన్ని గూళ్ళను తయారుచేస్తాను.
కుండలతో ఇందర్‌పాల్ ఇంకొన్ని గూళ్ళను చేసి, ఇంట్లో ఇంకా ఇంటి బయిట ఉంచారు.
మన ఇంటికి ఒక సరికొత్త లుక్ వచ్చింది!
అవును, అవి పిచ్చుకలతో నిండిపోయినప్పుడు మన చుట్టుపక్కల చోటుకు కూడా ఒక కొత్త లుక్ వస్తుంది!



కొన్ని సంవత్సరాలుగా ఇందర్‌పాల్ తరచుగా ఆ పిచ్చుకల కోసం ఆహారం మరియు నీళ్లను అందించారు, చాలా పిచ్చుకలు ఆయన ఇంటిని తన ఇంటిగా మార్చుకున్నాయి.
నాన్నా చూడండి! అది నా చేతిమీద కూర్చుంది.
ఇప్పుడు అవి చాలా ఉన్నాయి అమృతా. అదిరిపోయింది కదా?
మరిన్ని పక్షులు గూళ్ళు కట్టుకోవడానికి, ఇందర్‌పాల్ తన ఇంటి చుట్టూ చెట్లను నాటడం కూడా మొదలుపెట్టారు.
కొన్ని సంవత్సరాలుగా ఆయన కొన్ని వందల చెట్లను నాటారు.
ఇందర్‌పాల్ ఇంట్లో మార్పును చూసి, ఇరుగుపొరుగు వారు కూడా స్ఫూర్తి చెందారు.
ఇందర్‌పాల్, మీరు చేస్తున్న పని అమోఘం. పక్షుల సంఖ్య పెరిగింది.
మాకు కూడా పిచ్చుకలను సంరక్షించడంలో మీకు సహాయం చేయాలని ఉంది.
పక్షుల కోసం తరచుగా నీళ్లను ఇంకా ఆహారాన్ని ఉంచండి చాలు, అప్పుడు అవి మీ ఇంటికి కూడా వస్తాయి.
ఇందర్‌పాల్ 15 సంవత్సరాలకు పైగా పిచ్చుకలను పోషిస్తున్నారు. ఈరోజు అతని ఇంట్లో 100కి పైగా గూళ్లు ఉన్నాయి మరియు దాదాపుగా 2,500 పిచ్చుకలు ఉన్నాయి.
ఇందర్‌పాల్ యొక్క పిచ్చుకల సంరక్షణ ఎంతోమందికి స్ఫూర్తిని ఇచ్చింది. ఆయన చేసిన కృషికి మన్ కీ బాత్‌పై మన ప్రధాని నరేంద్ర మోదీ నుంచి కూడా ప్రశంసలు అందాయి.


# జాదవ్ పయంగ్


బడి తోటలో -
అయ్యో! మనం నాటిన అన్ని మొక్కలు ఎండిపోయాయి.
సెలవులకు ముందు, ఒక వారం రోజుల క్రితం కూడా బాగానే ఉన్నాయి.
ఎందుకంటే మొక్క నాటడంతో పని అయిపోదు. నువ్వు దాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. అస్సాంలోని జాదవ్ పయంగ్ లాగా, ఆయన ఒంటిచేత్తో ఒక అడవి మొత్తాన్ని నాటారు, అది కూడా ఇసుకతీరంలో!
మిసింగ్ తెగకు చెందిన, జాదవ్ మొలై పయంగ్, ప్రపంచంలోని అతిపెద్ద నదీ ద్వీపాలలో ఒకటైన - మజౌలీలో ఉంటారు.
1979లో ఒక వేడి మధ్యాహ్నం, అతనికి 16 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, జాదవ్ తన జీవితాన్ని శాశ్వతంగా మార్చే విషయాన్ని చూసారు.
చాలా పాములు చచ్చిపడి ఉన్నాయి.
ఈ ఎండవల్ల ఇసుక చాలా వేడిగా మారింది, పైగా నీడ కూడా లేదు.



మనం కూడా వేడివల్ల ఏదో ఒకరోజు ఇలానే చనిపోతామా?
దాన్ని ఆపడానికి నేను ఏదైనా చేయాలి.
ఆ తర్వాతి రోజు ఇసుకతీరం మీద జాదవ్ కొన్ని వెదురు మొక్కలను నాటారు...
అబ్బా! ఇది చాలా వేడిగా ఉంది.
...ఆ తర్వాత.
చాలా కష్టమైన పని, కానీ పని ఆగకూడదు.
ఆ తర్వాత, తను వేరే రకం చెట్లను కూడా నాటడం మొదలుపెట్టారు. ఇంతకుముందు ఇసుక మాత్రమే ఉండే చోట చెట్లు పెరిగే వరకు...
...తను ప్రతిరోజు ఒక చెట్టును నాటారు.


40 సంవత్సరాల తరువాత, ఇసుకతీరానికి అతని పేరు మీద మొలాయి అడవి అని పేరు పెట్టారు.
ఏనుగులు, పులులు, ఖడ్గమృగాలు మరియు అన్ని రకాల పక్షులు ఇక్కడ నివాసం ఏర్పరచుకున్నాయి.


జాదవ్ జీవితం మీద పుస్తకాలు, సినిమాలు మరియు డాక్యుమెంటరీలు ఉన్నాయి. 'ది ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పిలవబడే జాదవ్ గారికి, 2015లో పద్మశ్రీ లభించింది.



జాదవ్ ఇప్పటికీ ప్రతిరోజు పొద్దున్నే 4:30కి లేచి, అడవికి వెళ్లి దాన్ని చూసుకుంటారు.
దీన్ని నేను ఒక్కడినే చేయలేదు. నేను కేవలం చెట్లను నాటాను. ఒక్కసారి చెట్లు విత్తిన తరువాత, వాటిని ఎలా నాటాలో గాలికి తెలుసు, పక్షులకు తెలుసు, జంతువులకు తెలుసు, బ్రహ్మపుత్రకి కూడా తెలుసు. మొత్తం జీవావరణానికి తెలుసు.
జాదవ్ గారు ప్రకృతి భాషను అర్థం చేసుకొని, దానితో కలిసే ఉన్నారు.

# జగదీష్ చంద్ర కునియాల్





*వర్షపు నీటి పర్వత ప్రవాహం


^1970లలో ఒక పర్యావరణ పర్యవేక్షణ కోసం చేసిన ఉద్యమం, ప్రజలు చెట్లను నరికివేయకుండా వాటిని కౌగిలించుకున్నారు.





*UNCLE IN HINDI



అదే సంవత్సరం, కొండ ప్రాంతాలలో టీ గార్డెన్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికను మొదలుపెట్టింది.
ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం కొండల అభివృద్ధి కార్యక్రమం కింద, టీను సాగు చేయడాన్ని ప్రోత్సహిస్తుంది.
అది నేను చేస్తాను. నేను టి మొక్కను నాటి, దానికి రక్షణ ఉంచితే , అప్పుడు మొక్కలను మరియు చెట్లను జాగ్రత్తగా చూసుకుంటారు.
జగదీష్ తన కృషిని కొనసాగించడంతో అడవి విస్తీర్ణం పెరిగింది.
చివరగా, 2012లో -
గడేరాలో నీరు పారుతోంది. నమ్మటంకొసం మీరే వచ్చి చూడండి.
ఈరోజు కోసమే నేను ఎంతో కాలం వేచి చూశాను!
నీ కష్టం ఫలించింది బాబూ ! నిన్ను నమ్మనందుకు మాకు సిగ్గుగా ఉంది!
మన భవిష్యత్తు సురక్షితం అయింది. ఈ సంతోషానికి వెలకట్టలేము.
జగదీష్ విజయానికి సిర్కోట్ గ్రామం మొత్తం హర్షం వ్యక్తం చేసింది.
గ్రామం లో 150కి పైగా కుటుంబాలు ఈ గదేరా నీళ్ల మీద ఆధారపడి ఉన్నాయి, వాళ్ళ జీవితాలను నువ్వు మార్చేశావు. నీ పట్టు వదలనందుకు ధన్యవాదాలు.
ఇప్పుడు గడేరాను నింపి ఉంచడానికి, మనం చాలా చెట్లను నాటాలి.
30 సంవత్సరాలకు పైగా , తన ఊరిలో జగదీష్ 15,000లకు పైగా చెట్లను నాటారు. చివరికి -
మేము పక్క ఊరి వాళ్ళము, మాకు కూడా మా నీటి వనరులకు ప్రాణం పోయాలని ఉంది. మేము ఎలా మొదలుపెట్టాలి?
మొక్కలను నాటడంతో మొదలుపెట్టండి, గుర్తుంచుకోండి, నరికిన ప్రతి చెట్టుకు బదులుగా అయిదు మొక్కలను నాటాలి.


# రఫీ రామనాథ్






*కేరళలోని అలప్పుళలో


కొన్ని వారాల తర్వాత -
మన పాఠశాల మనకు ఇచ్చిన ఈ చోటులో ఒక హెర్బల్ గార్డెన్ ప్రారంభిద్దాం . వేప ఇంకా అశోక చెట్ల లాంటి వాటిని నాటుదాం.
గార్డెన్ ప్రారంభించటానికి అటవీ శాఖ నుంచి రఫీ మొక్కలను తీసుకొచ్చారు.
తర్వాతి కొన్ని సంవత్సరాలు, రఫీ మరియు ఆయన విద్యార్థులు ఎన్నో రకాల వైద్య మొక్కలను నాటారు.
వచ్చే సంవత్సరం మనం పాస్అయ్యి వెళ్ళిపోయాక ఏమవుతుంది?
ఆ తర్వాతి బ్యాచ్ వాళ్ళు ఈ గార్డెన్‌ను కాపాడుకుంటారు.
ఆ హెర్బల్ గార్డెన్‌లో 150 రకాలకు పైగా మొక్కలు ఉన్నాయి, వాటిని 13 సంవత్సరాలుగా విద్యార్థులు కాపాడుతున్నారు .
హెర్బల్ గార్డెన్ విజయవంతం అయింది. ఇప్పుడు పర్యావరణ సంరక్షణ కోసం నేను మరింత సమయాన్ని, శక్తిని వెచ్చించాలి.
కొంతకాలానికి రఫీ ఒక ఎన్‌జీఓతో కలిసి , జిల్లా మొత్తం మొక్కలను నాటే కార్యక్రమాలను నిర్వహించారు.
మా తర్వాతి కార్యక్రమంలో మీ మిత్రులను మరియు కుటుంబాన్ని కూడా చేరమని చెప్పండి. వారి ఇంటి దగ్గర మొక్కలను నాటాలని అనుకునేవారికి కూడా మేము మొక్కలను ఇస్తున్నాం.
కొన్ని సంవత్సరాలుగా, రఫీ లక్షకి పైగా మొక్కలను నాటారు మరియు రెండు లక్షలకు పైగా మొక్కలను పంచిపెట్టారు.












*2168 చదరపు అడుగులు

^జ్ఞానంతో నిండిన అడవి


# రిపు డామన్ బెల్వీ


ఢిల్లీలో కాలుష్యం భయంకరంగా పెరిగింది. మీరంతా బడికి వచ్చేటప్పుడు మాస్కులు పెట్టుకుంటున్నారని అనుకుంటున్నాను.
అవును సర్. పరిస్థితి మరింత దారుణంగా తయారవుతోంది.
ఇది నాకు, కాలుష్యంతో సరికొత్త పద్ధతిలో పోరాడిన రిపు డామన్ బెల్వీని గుర్తు చేస్తోంది.
రిపు డామన్ బెల్వీ ఢిల్లీలో వాళ్ళ అమ్మ రన్బీర్ కౌర్, తన చెల్లెలు జాస్మిన్‌తో పెరిగారు .
రిపుకి ఆరు సంవత్సరాలే అయినా కూడా, తన చెల్లిని ఎంత బాగా చూసుకుంటున్నాడో.
అతనికి క్రీడల మీద, ముఖ్యంగా క్రికెట్ మీద చాలా ఆసక్తి ఉండటం రన్బీర్ గమనించారు.
తరువాతి కొద్ది సంవత్సరాలలో, రిపు రాష్ట్ర స్థాయిలో క్రికెట్ ఆడారు.
నేను నా దేశానికి ఆడాలంటే, నా ఆటను నేను మెరుగుపరుచుకోవాలి.




*సైనస్ లైనింగ్ టిష్యూ యొక్క వాపు
^ప్లాగింగ్ ఉద్యమం వ్యవస్థాపకుడు


**ప్లాగింగ్ అనేది 'ప్లోకా అప్' అంటే స్వీడిష్ లో ఏరడం, మరియు 'జాగింగ్'ని కలుపుతుంది.




*చెతవేసేవారు
^చెత్తను శుభ్రం చేసేవారు


**ఉపవాసం
^^ప్రయాణం

# రివర్ నాగానది





*తమిళ్ నాడులోని వెల్లూర్ జిల్లాలోని ఒక గ్రామం


^సాంప్రదాయ రీఛార్జ్ బావులు






*Sister in Tamil.

# సంగే షెర్పా





*సిక్కింలోని ఒక గ్రామం

^చ అంటే 'సరస్సు', మ్‌గో అంటే 'తల'





*సిక్కిం యొక్క క్యాపిటల్
^సిక్కిం మరియు టిబెట్ మధ్యలోని ఒక పర్వత మార్గం

**చంగు లేక్ కన్సర్వేషన్ కమిటీ
^^వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్




అతను ప్రభుత్వానికి మరియు స్థానికులకు మధ్య లింక్‌గా మారారు మరియు టీపీఎస్ఎస్ తరపున మార్పు నిర్వహణ కార్యక్రమాన్ని నడపడం మొదలుపెట్టారు.
ఫాస్ట్ ఫుడ్ అవుట్‌లెట్‌లు కాలుష్యానికి ప్రధాన మూలం. అవి తడి నేలకు సమీపంలో ఉన్నాయి. వాటిని కొంచం దూరంగా మార్చచ్చు.
మనం టూరిస్టులకు ప్లాస్టిక్ సంచులకు బదులుగా బట్ట సంచులను ఇవ్వచ్చు.
కాంప్లెక్స్‌ను చంగు నుండి 100 మీటర్ల దిగువన ఉన్న ప్రదేశానికి మార్చారు, ఇది సరస్సులోకి పారే మురికినీటిని పారవేయడాన్ని నిలిపివేసింది.
టీపీఎస్ఎస్ ద్వారా, సంగె మరియు అతని స్నేహితులు కూడా అనేక ఇతర ముఖ్యమైన మార్పులను చేసారు.
కప్ నూడిల్ బాక్స్‌లు ఇక్కడ అత్యధికంగా చెత్తతో నిండిన ప్రొడక్ట్. వాటి అమ్మకాలను ఒక్కసారిగా ఆపేద్దాం.
అలానే మనకు ఇక్కడ చాలా చెత్తకుండీలు కావాలి.
సరస్సు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ప్రతిరోజూ రెండుసార్లు శుభ్రపరచడం మరియు చెత్తను వేరుచేయడం మొదలుపెట్టారు.
రీసైకిల్ చేయగలిగిన చెత్తను కలెక్ట్ చేసి, దాన్ని స్క్రాప్ డీలర్స్ కి ఇచ్చి రీసైకిల్ చేయించేవారు.
చంగును రక్షించడంలో టీపీఎస్ఎస్ కృషికి సిక్కిం ప్రభుత్వం నుండి అనేక అవార్డులను గెలుచుకున్నాయి.
సమాజం అంతాకలిసి ఒక లక్ష్యం కోసం కలిసి పనిచేయడం అనేదానికి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ!
ఈరోజు సంవత్సరానికి నాలుగు లక్షల మంది వస్తున్నా కూడా, సిక్కిం భారతదేశంలోనే శుభ్రమైన రాష్ట్రాలలో ఒకటి.
ఈ మైలురాయిని సాధించడంలో సంగె యొక్క సహకారాన్ని భారత ప్రధాని కూడా ప్రశంసించారు.
సంగే షెర్పా గారి కృషి సిక్కింలో సాంస్కృతిక చిహ్నంగా ఉన్న చంగును మార్చాయి!
సంగే పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి పర్యాటకులు మరియు స్థానికులకు స్ఫూర్తిని ఇవ్వడంమరియు చైతన్యవంతులను చేయడం కొనసాగిస్తున్నారు.

# సేవ్ చిటే లుయి




*మిజోరాం క్యాపిటల్


^మిజోరాంకి చెందిన వారు






*వ్యర్థపదార్థాలు నీటిలోకి రాకుండా చిన్న డ్యామ్ నిర్మించడం.

^నేషనల్ సర్వీస్ స్కీమ్

# సురేష్ కుమార్


సర్, మనం ఎప్పుడూ మార్పును తీసుకురావడం గురించి మాట్లాడుతాం కదా, కానీ మనం ఏం చేయాలి? చేయడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి.
నీ మనసుకు దగ్గరగా ఉన్న ఒక కారణంతో మొదలుపెట్టు మరియు ఓపికగా దానిపై పని చెయ్ చరణ్.
ఈరోజు మన కథలోని హీరో సురేష్ కుమార్ లాగా, అతను చాలా సంవత్సరాలు ఊరిలో తను ఉన్న ప్రాంతాన్ని పచ్చగా మరియు అందంగా తయారు చేయడానికి కృషి చేసారు.
బెంగళూరులోని సహకార నగర్‌కు చెందిన సురేష్ కుమార్, ఎంతోకాలంగా 'మీరు ప్రపంచంలో చూడాలనుకున్న మార్పును మీతో మొదలుపెట్టండి' అనే సిద్ధాంతంతో బ్రతుకుతున్నారు.
ఇరవై సంవత్సరాల క్రితం, సహకార నగర్‌లో సురేష్ 2,500 మొక్కలను నాటారు. ఇప్పుడు అవి పూర్తిగా పెరిగిన చెట్లు, మరియు వీటిలో ఒక్కొక్కదానికి చరిత్ర ప్రాముఖ్యత కలిగిన వారి పేర్లు పెట్టారు.
మొక్కలు నాటాలనే నిర్ణయం ఒక ముఖ్యమైన పరిశీలన నుండి వచ్చింది.



గార్డెన్ సిటీ ఆఫ్ ఇండియా' అని లేబుల్ చేయబడిన బెంగళూరు ఒకప్పుడు వృక్షసంపద, విశాలమైన తోటలు మరియు సరస్సులకు ప్రసిద్ధి.
1973
1992
2008
2021
దురదృష్టవశాత్తూ, గత 50 సంవత్సరాలలో, నగరం భీకరంగా అర్బనైజ్ అవ్వడంతో 88% పచ్చదనం మరియు 79% నీటి కవర్ కోల్పోయింది.
ఈ వేగవంతమైన చేదు మార్పు నన్ను చాలా కలవరపెడుతుంది. మనం వెంటనే ఏదైనా చేయకపోతే, వృక్షసంపద శాశ్వతంగా పోతుంది.
సహకార నగర్‌లోని మెయిన్ రోడ్డు మీద, రైల్వే ట్రాక్స్ పక్కన మరియు పార్కుల్లో సురేష్ మొక్కలను నాటడం మొదలుపెట్టారు.
మనం ఎన్ని మొక్కలను నాటితే, మన భవిష్యత్తు అంత పచ్చగా మారుతుంది!
ఆ ఏరియాలో ఉండేవారిని కూడా అలానే చేయమని ప్రోత్సహించారు.
మొదట్లో అతని మంచి ఆలోచనల వల్ల సమస్యలు కూడా వచ్చేవి.
మాకు నీ మీద నమ్మకం లేదు. నీకు రాజకీయాల్లో చేరడం లాంటి వేరే ఉద్దేశాలు ఉంటె?
నాకు రాజకీయాలు నచ్చవు సర్. ప్రకృతి మనకు ఎంతో ఇచ్చింది, అందుకు మన పర్యావరణాన్ని రక్షించడం మరియు సంరక్షించడం నా బాధ్యత.
ఎండాకాలంలో మొక్కలకు నీళ్లు పోయడం కష్టమైన పని. కానీ -
నాకు తెలుసు! నేను నీటి ట్యాంకులను నిర్మించి, మొక్కలకు నీళ్లు పోయడానికి అటెండెంట్లను నియమిస్తాను.
దీనితో పాటుగా, మొక్కల పెరుగుదలను ప్రతిరోజు సురేష్ స్వయంగా పర్యవేక్షించేవారు.


సురేష్ కృషి వల్ల, అక్కడ ఎన్నో రకాల చెట్లు ఉన్నాయి, మహోగనీ, వేప, మల్లె చెట్టు ఇంకా జకారాండా లాంటి ఎన్నో చెట్లు ఆ ఏరియాలో ఇప్పుడు ఉన్నాయి.
గాలి కూడా చాలా శుభ్రంగా మరియు తాజాగా ఉంది, అది ఈ ప్రాంతాన్ని నగరంలో అత్యధికంగా కోరుకునే నివాస స్థలాలలో ఒకటిగా మార్చింది
కర్ణాటక యొక్క భాషను, చరిత్రను మరియు సంప్రదాయాన్ని ప్రమోట్ చేయడం మీద కూడా సురేష్ పని చేసారు.
దాని కోసం తాను ఒక 500 చదరపు అడుగుల బస్సు షెల్టర్ నిర్మించారు, అందులో రాష్ట్రానికి చెందిన కవులు మరియు పేరుపొందిన వారి ఫోటోలు ఉన్నాయి.
ఈ బస్ స్టాండ్ భక్తి పాటల నుంచి, సినిమా, జానపదం ఇంకా సంప్రదాయ సంగీతం వరకు అన్ని రకాల కన్నడ పాటలను ప్లే చేస్తుంది.
ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి ఎంతో సృజనాత్మక మార్గం!
కొన్ని ట్రాక్‌లు కర్ణాటక యొక్క గొప్ప చరిత్ర గురించి ప్రత్యేకంగా రికార్డ్ చేయబడిన సమాచారం.
ఎన్నో ప్రశంసలు అందుకున్నాక కూడా, సురేష్ తన సాధారమైన ఫిలాసఫీతో సాధారణమైన జీవితాన్ని గడుపుతున్నారు.
నేను చెట్లను నాటడం మరియు మన పర్యావరణం మరియు సంస్కృతినికాపాడతానని కొనసాగిస్తాను - ఎందుకంటే నేను చేయగలను మరియు నేను తప్పక చేయాలి.

# తులసి రామ్ యాదవ్




*గ్రామ పెద్ద


తులసి రామ్ గారి ఆలోచన గురించి అందరికీ ఆసక్తిగా ఉంది, కానీ ఏం చేయాలో తెలీదు.
నాన్నా, 'ఊరిలో ఉన్న నీళ్లు ఊరిలోనే ఉంటాయి' అన్న తులసి రామ్ గారి మాటకి అర్థం ఏంటి?
అంటే, మన ఊరిలో ఉన్న నీళ్లు తాగడానికి ఇంకా ఇంటి అవసరాలకు ఉపయోగించాలి. వాటిని ఎక్కడ ఉపయోగించకూడదు ఇంకా వృథా చేయకూడదు.
అంటే మనలో ప్రతి ఒక్కరు నీళ్ళని కాపాడటంలో సహాయం చేయగలరా?
అవును, ప్రతి చుక్క ముఖ్యమైనదే అని మనం అర్థం చేసుకున్నప్పుడు, మనం మన నీటి సమస్యలు అన్నిటిని పరిష్కరించుకోవచ్చు.
వర్షపు నీటిని వ్యవసాయం కోసం దాచుకోమని తులసి రామ్ రైతులకు సూచించారు.
మన పొలాల్లో చెరువులను తవ్వి కాల్వలతో కనెక్ట్ చేద్దాం. వ్యవసాయ అవసరాల కోసం వర్షపు నీటిని సేకరిద్దాం.
ఇది సంవత్సరం అంతటా పంటలు పండించడానికి మనకు సహాయపడుతుంది. మనం ఒకేసారి అలా చేయాలి.
రైతులు 40కి పైగా చెరువులను తవ్వి, వాటిని కాల్వలతో కనెక్ట్ చేసారు.
సంవత్సరాలు గడిచే కొద్దీ -
ఒకప్పుడు ఎండిపోయిన చెరువులు ఇప్పుడు నీటితో నిండి మనకు కళను తీసుకొచ్చాయి.
అవును, తులసి రామ్ గారు చెప్పింది నిజం. లుక్తారా ఇప్పుడు ఒక మోడల్ గ్రామం.
తులసీ రామ్ యాదవ్‌ను తన రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ, నీటిని పొదుపు చేయడానికి చేసిన ప్రయత్నాలను ప్రశంసించిన తర్వాత -
తులసి రామ్ గారు, మీరు నీటి సంరక్షణలో హీరో! ఇప్పుడు ప్రపంచానికి మన గ్రామం గురించి తెలుసు.
మనం కలిసి పని చేసి, మార్పును తీసుకొచ్చాము.




# మన్ కీ బాత్

## వాల్.8

ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు కానీ దురాశను కాదు.'' మన జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన ఈ మాటలు ఈ వేగవంతమైన ప్రపంచం తరచుగా మరిచిపోతూవుంటుంది. వ్యాపారాలు మరియు పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో, టన్నుల కొద్దీ వ్యర్థాలు ఉత్పత్తి చేయబడతాయి మరియు ఈ ప్రక్రియలో పర్యావరణానికి కోలుకోలేని నష్టం జరుగుతోంది. అయితే, దీన్ని నిరోధించడానికి కావలసిందల్లా, కొంతమంది బాధ్యతాయుతమైన పౌరులు నిలబడి బాధ్యతలు స్వీకరించడమే.

మన్ కీ బాత్ యొక్క ఎనిమిదవ సంపుటం దేశం నలుమూల వారు వారి పరిసరాలలో ఒక సమస్యను చూసి మరియు దానిని పరిష్కరించడానికి సమస్యను వారి చేతుల్లోకి తీసుకున్న వారి గురించి.

పిచ్చుకలు అంతరించిపోకుండా ఉండేందుకు ఇళ్లు కట్టించిన ఇందర్‌పాల్ సింగ్ బత్రా నుంచి, తమిళనాడులో నాగనదిని పునరుజ్జీవింపజేసిన మహిళల వరకు ఈ పదకొండు కథలు పర్యావరణాన్ని పరిరక్షించే వీరుల గురించే. వారిలో ప్రతి ఒక్కరూ సరైన దిశలో ఒక అడుగు వేశారు మరియు వారి ఆలోచనలతో చేరడానికి వందలాది మంది ఇతరులను ప్రేరేపించారు.



₹99

www.amarchitrakatha.com
ISBN 978-93-6127-498-5
9 789361 274985